రైతును రాజు చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

బల్మూరు : గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బల్మూరు, అక్టోబర్ 8 : రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని కొండనాగుల, తుమ్మెన్‌పేట, బల్మూరు గ్రామాల్లో గోదాంలను డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల్లో పేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంతకుముందు నర్సాయపల్లిలో అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజితమల్లేష్, విండో చైర్మన్ నర్సయ్య, సీఈవో రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్, కాశన్నయాదవ్, రాంప్రసాద్, మోహన్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, పద్మ, తిరుపతిరావు, శివగౌడ్, నర్సింగ్‌రావు, శ్రీపతిరావు, చంద్రమోహన్, అశోక్, శ్రీనివాసులు, రాధాకృష్ణ, సురేశ్, అనిల్, శ్రవణ్, యాదగిరిరావు, ఖదీర్, గోవర్ధన్‌సాగర్, వెంకటయ్య, ఫాజిల్, అధికారులు శ్రీకాంత్, రాఘవులు, నర్సిరెడ్డి, కార్యదర్శులు ఉన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 8 : అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వేకువ జామునుంచే అమ్మవారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మండపాలు, ఆలయాల్లోని అమ్మవారిని దర్శించుకొని పూజలు, కుంకుమార్చనలు చేశారు.

– నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 8

బల్మూరు : కొండారెడ్డిపల్లిలో అమ్మవారికి వడిబియ్యం పోసిన మహిళలు

అచ్చంపేటలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో రూ.11,11,116లతో మహాలక్ష్మీదేవీగా అమ్మవారు

కల్వకుర్తి : కన్యకాపరమేశ్వరీ ఆలయంలో బాలాత్రిపుర సుందరీదేవీగా వాసవీమాత

కల్వకుర్తి హనుమాన్‌నగర్‌లో రూ.10,01,116 నోట్ల అలంకరణతో అమ్మవారు

అమ్రాబాద్‌లో మహాలక్ష్మీదేవీకి పూజలు చేస్తున్న భక్తులు

జిల్లా గణాంక దర్శిని పుస్తకం ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 8: నాగర్‌కర్నూల్ జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ తయారు చేసిన 'జిల్లా గణాంక దర్శిని జిల్లా హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2022-23ను కలెక్టర్ బదావత్ సంతోష్ మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు గణాంకాలు ఆయువుపట్టు అని, ఈ సమాచారం అందరికీ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ గణాంక దర్శిని పుస్తకం ద్వారా గణాంకాల రూపకల్పన, సమాచారం ఆధారంగా పలు నిర్ణయాలు తీసుకోవడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పలు అంశాలపై సమాచార సేకరణ, విశ్లేషణ వల్ల జిల్లా అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, ఉపగణాంక అధికారులు, సహాయకులు, సిబ్బంది ఉన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి

తిమ్మాజిపేట, అక్టోబర్ 8 : టీజీఎస్‌బీసీఎల్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్‌లో హమాలీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక డిపోలో పనిచేస్తున్న హమాలీకు రక్షణకు కొన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు

- కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి

బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న సీఐ వెంకట్‌రెడ్డి

చారకొండ, అక్టోబర్ 8 : మండలంలో గుడుంబా తయారు చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారకొండలో నిర్వహించిన దాడుల్లో 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 15 లీటర్ల సారా, 20కేజీల బెల్లం స్వాధీనం చేసుకొని, ఒక్కరిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో డీటీఎఫ్, ఎన్‌ఫోర్స్ మెంట్ ఎస్సైలు రాజ్యలక్ష్మి, సృజన, పీసీలు రఘు, నార్య, పరశురాం, మాధవి, తిరుపతిరెడ్డి ఉన్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ సంతోష్

వంగూరు, అక్టోబర్ 8 : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి సీఎం రేవంత్‌రెడ్డి రానున్న సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సీఎం సోదరుడు కృష్ణారెడ్డి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌తో కలిసి కలెక్టర్ సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పలు అభివృద్ధి పనులను, హెలీప్యాడ్ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమయం లేనందున పనులను వేగవంతం చేయాలన్నారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారి స్వగ్రామానికి సీఎం హోదాలో వస్తున్న రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కొండారెడ్డిపల్లిలో హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలి

- ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్

చారకొండ, అక్టోబర్ 8: గ్రామాల్లో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని సిరుసనగండ్లలో జీపీ రికార్డులు, పారిశుధ్య పనులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎంపీవో వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వారు తమ ప్లాట్లకు సంబంధించిన ఈసీ, లేఆవుట్, ఆయా గ్రామ పంచాయతీల్లో అందజేయాలన్నారు. వీధుల్లో, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి ఉన్నారు.

కులవివక్షతను నిర్మూలించడమే కేవీపీఎస్ లక్ష్యం

బిజినేపల్లి, అక్టోబర్ 8 : కుల వివక్షతను నిర్మూలించడమే కేవీపీఎస్ లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు కాశన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి జెండావిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధును కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతు, సుభాకర్, శ్రీను, కుర్మయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగేంద్రం

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పెంట్లవెల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులతో ఉపాధి పనుల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేంద్రం మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 9 నుంచి గ్రామసభలు ఏర్పాటు చేసి కూలీలకు కావాల్సిన పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో వెంకటయ్య, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 8 : సమాజంలో సమాజిక విప్లవ కవి, విలక్షణమైన భావాలతో ప్రశ్నించే గొంతుకగా పేదలవైపున కవిత్వాన్ని రాసిన నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా అని హైదరాబాద్ సీటీ కళాశాల తెలుగు విభాగాధిపతి కోటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం తెలుగు సాహితీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో మహాకవి జాషువా జయంతి సందర్భంగా జాషువా సాహిత్య సమాలోచన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ వి.భాను చందర్ సభాధ్యక్షత వహించారు. సభలో కోయి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆయన కవిత్వంలో లోకరాల్ మార్క్స్ అంబేద్కర్, బుద్ధుడు, గాంధీ, నేతాజీ ఉన్నారని, ఆయన కవిత్వమంతా అణగారిన వర్గాల చైతన్యంకోసం తెలుగు సాహిత్యంలో కవిత్వాన్ని సృజించాడన్నారు. కార్యక్రమంలో వెంకట్‌పరిమళ్, రవిప్రకాశ్, అబ్దుల్లా, వల్లభాపురం జనార్దన్, వహీద్‌ఖాన్, ఖాజా మైనోద్దీన్, ప్రమోద్, వనపట్ల సుబ్బయ్య, ఎదిరేపల్లికాశన్న, రాంపెరుమాండ్లు, మురళీధర్‌రావు, రవి, మద్దిలేటి, మోహన్, ఇద్రీష్, దినకర్, రాములు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

విజయవంతమైన వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాసులు

చారకొండ, అక్టోబర్ 8 : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో చారకొండకు చెందిన గ్రామీణ వైద్యుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తన తల్లిదండ్రులు చిలుకమ్మ, మల్లప్ప జ్ఞాపకార్థం ఏటా భక్తులకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పద్మశాలీ సత్రంలో సిబ్బందికి బట్టలు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న సభ్యులు

అమ్రాబాద్, అక్టోబర్ 8 : మండలంలోని మన్ననూల్ గిరిజన సహకార సంస్థలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సాయిబాబా, శ్రీనును మంగళవారం సంస్థ మేనేజర్ సంతోష్‌కుమార్ సహా ఉద్యోగులతో కలిసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరమణ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ ఎటువంటి శాఖల్లో లేని ఇబ్బందులు గిరిజన సహకార సంస్థలోనే ఉన్నాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన బకాయిలు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయానికి కుర్చీల వితరణ

ఉప్పునుంతల, అక్టోబర్ 8 : మండల కేంద్రంలో కేదారేశ్వరాలయానికి మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం తరపున రూ.40వేల విలువ చేసే 100 కుర్చీలను ఆలయ కమిటీకి వితరణ చేశారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కుమార స్వామి, మనోహర్, కరుణాకర్, దొంతుకుమార, రవీందర్, కిషన్, శ్రీనివాసులు, రాజు, బాలచంద్రయ్య, సాయిరాం, రాఘవేందర్, మధు, బాలకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ప్రతినిధులు శేఖరాచారి, జంగిరెడ్డి, అనంతారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పురోహితుడు శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

ఆలయానికి కుర్చీలు వితరణ చేస్తున్న నాయకులు

బహిరంగ ప్రదేశాల్లో డీజే నిషేధం

అచ్చంపేట రూరల్, అక్టోబర్8 : బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డీజేలతో సహా అధిక వాల్యూమ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగం నిషేధించామని అచ్చంపేట ఆర్డీవో మాధవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో తన కార్యాలయంలో మాట్లాడుతూ డీజేలపై నిషేధం విధించామని, ఈ సందర్భంగా పోలీస్‌శాఖకు ఆదేశాలను జారీ చేశామన్నారు. త్వరలో డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా వాటిని నిషేధించినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులు, సంస్థలపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు ఆయిల్‌పాం సాగుపై రైతులకు శిక్షణ

కోడేరు, అక్టోబర్ 8 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయిల్‌పాం పంటను సాగు చేస్తున్న రైతులకు జనుంపల్లి గ్రామ రైతు వేదిక భవనంలో బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కొల్లాపూర్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మణ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆయిల్‌పాం సాగు ఆవశ్యకత, సాగు విధానం ప్రభుత్వ సబ్సిడీపై అవగాహన, శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి తోపాటు కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఉద్యాన శాస్త్రవేత్తలు పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఆయిల్‌పాం సాగు చేస్తున్న కొత్తగా సాగు చేయదలచుకున్న రైతులు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత : కేసు నమోదు

చారకొండ, అక్టోబర్ 8: మండలంలోని సారం బుడతం డాకు చెందిన ఇస్లావత్ నవీన్ తన బొలెరో వాహనంలో అక్రమంగా 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో తండాలో మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. పట్టుబడిన వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మండలంలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కమలాకర్‌రావు

చారకొండ, అక్టోబర్ 8: హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో చారకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కోట్ల కమలాకర్‌రావును ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడి నియామకంపై మండల అధ్యక్షుడు జంగునాయక్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ మృతి

తాడూరు, అక్టోబర్ 8 : మండలంలోని లచ్చిరాంతండాకు చెందిన మాజీ సర్పంచ్ కృష్ణయ్య మంగళవారం మృతి చెందాడు. బుధవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

కొల్లాపూర్/కల్వకుర్తి/వెల్దండ, అక్టోబర్ 8 : మండలంలోని ఎన్మన్‌బెట్లలో నల్లపోతు రామ్మూర్తి తండ్రి తొమ్మిది రోజుల కిందట మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2003-2004 పూర్వ విద్యార్థులు రామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించి కష్టాల్లో ఉన్న రామ్మూర్తికి రూ.25వేలు అందజేశారు. అదేవిధంగా కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన చిటికెల బాలమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిటికెల బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని ఉప్పల సైన్యం సభ్యులు ఉప్పల చారిటబుట్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్‌కు చెప్పారు. స్పందించిన ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కేశమోని లక్ష్మమ్మ కుటుంబాన్ని గౌడ సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పూర్వ విద్యార్థులు రాజేందర్‌గౌడ్, మల్లయ్య, పురుషోత్తం, రాజశేఖర్, రాంబాబు, ఆనంద్, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, ఉపాధ్యక్షుడు నాగరాజు, బీసీసెల్ నాయకుడు శేఖర్‌గౌడ్, శ్రీను, కోటయ్య తిరుమలేశ్, పరశురాములు, తిరుపతయ్య, సైదులు, నర్సింహ, రామస్వామి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్, సభ్యులు బుర్రవెంకటయ్య, విష్ణుగౌడ్, భీమయ్యగౌడ్, రాంచంద్రయ్యగౌడ్, బాషాగౌడ్, రమేశ్‌గౌడ్, నర్సింహగౌడ్ ఉన్నారు.

కల్వకుర్తి : బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉప్పల ట్రస్ట్ బృందం

కొల్లాపూర్ : ఆర్థిక సహాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
My name before marriage is UMA RANI M, but after my marriage has changed as PALLU GUTTA UMA please accept my name as PALLU GUTTA UMA in passport application.

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748